సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

• ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్, జూలై 21 : సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజు సూచించారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి శంభీపూర్‌లోని తన కార్యాలయంలో ఆదివారం లబ్ధిదారులకు ఎమ్మెల్సీ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 39మంది లబ్ధిదారులకు రూ.13,81,500 చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

–కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల ప్రజలు, కాలనీ సంక్షేమసంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు.

మూసాపేటలో బొడ్రాయి పూజలు..

మూసాపేట, జూలై 21: ఆషాఢ బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మూసాపేటలో బొడ్రాయి వద్ద శ్రీ రేణుక ఎల్లమ్మ అర్చకులు అంజనేయ శర్మ పర్యవేక్షణలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో సప్పిడి శ్రీనివాస్‌రావు, ఆకుల రవికుమార్, నోముల శంకర్, నోముల రఘు, రామారం పార్వతమ్మ గౌడ్, లక్ష్మీనరసమ్మ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక.. బోనాలు

• కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మూసాపేట, జూలై 21: బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆషాఢ మాసం సందర్భంగా మూసాపేట డివిజన్ పరిధి హెచ్‌పీ రోడ్డులోని మైసమ్మ తల్లి ఆలయంలో ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్, మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్‌తో కలిసి ఎమ్మె ల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత బోనాల పండుగను మరింత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. వాడవాడలా బోనాల పండుగను ఘనంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో నియోజకవర్గంలోని అన్ని దేవాలయాలకు నిధులు మంజూరయ్యేలా కృషి చేశానన్నారు. అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయకమిటీ సభ్యులు ఎమ్మెల్యే, కార్పొరేటర్, తదితరులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మూసాపేట హెచ్‌పీ రోడ్డులో మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సతీశ్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్

దుండిగల్ సప్తమాతృక దుర్గామాత ఆలయంలో పూజలు చేసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, తదితరులు

జనతానగర్ మహంకాళి బీరప్ప ఆలయంలో బోనాల వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ బాబురావు, తదితరులు

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో..

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో ఆదివారం ఆషాఢ బోనాలు ఘనంగా జరిగాయి. భక్తులు బోనాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. గ్రామదేవతలకు ఫలాహారం బండ్లు, ఘటాల ఊరేగింపుతో వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు.

దుండిగల్‌లో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ పూజలు

దుండిగల్ : మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ గ్రామంలో ఆదివారం దుర్గామాత ఆషాఢమాస బోనాలు వైభవంగా జరిగాయి. గ్రామపరిధిలోని సప్తమాతృక దుర్గామాత ఆలయంలో భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. సాయంత్రం నిర్వహించిన బోనాల ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. డప్పుచప్పుల్లు, శివసత్తుల శివాలు, పోతరాజుల నృత్యాలతో వీధులు హోరెత్తాయి. ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్‌రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానందతో పాటు పలువురు ప్రముఖులు అమ్మవార్లకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ ప్రతినిధులు ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలను సత్కరించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దుండిగల్ గ్రామంలో బోనాల ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

కేపీహెచ్‌బీ కాలనీలో క్లేయో లేజర్ క్లినిక్ ప్రారంభం

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 21 : కేపీహెచ్‌బీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన క్లేయో స్కిన్, హెయిర్, బాడీ లేజర్ క్లినిక్‌ను మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, కేపీ వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో అత్యాధునిక వైద్యపరికరాలు, నైపుణ్యం కలిగిన డాక్టర్ల సేవలు ప్రజలకు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో వైద్యశాల డాక్టర్లు వాణి, రవికుమార్, స్థానిక కార్పొరేటర్ శిరీషాబాబురావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ కీలకం

రంగారెడ్డినగర్‌లో యూరోకిడ్స్ పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

ఎంపీ ఈటల రాజేందర్‌ను సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం

జగద్గిరిగుట్ట, జూలై 21 : ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, విద్యార్థి దశలో కష్టపడితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. ఆదివారం రంగారెడ్డినగర్‌లో బ్రైట్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ వినోద్‌జాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యూరోకిడ్స్ పాఠశాలను వారు వేర్వేరుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన వేడుకల్లో ఎంపీ, ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మెరుగైన ప్రమాణాలతో విద్యనందించాలని యాజమాన్యానికి సూచించారు. చదువుతోపాటు, క్రీడలు, ఇతర అంశాల్లో రాణించేలా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్, ట్రస్మా జిల్లా ప్రతినిధులు రామేశ్వర్‌రెడ్డి, ఆంజనేయులు, బాలరాజు, విశ్రాంతఆర్మీ కెప్టెన్ భీమయ్య, పాఠశాల ఇన్‌చార్జిలు వికాస్‌జాదవ్, అయేషాబేగం, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా.. సీఎం సహాయ నిధి

• శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, జూలై 21 : పేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి అండగా నిలుస్తున్నదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్‌తో పేదలు కార్పొరేట్ దవాఖా నల్లో వైద్య సేవలు పొందే వీలుందన్నారు. మాదాపూర్ డివిజన్ ఆదిత్యనగర్‌కు చెందిన మహ్మద్ హుస్సేన్‌కు సీఎం ఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ. 2 లక్షల చెక్కును కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ఆదివారం తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా సర్కారు కృషి చేస్తున్నదన్నారు. ఎందరో పేదలు ఈ పథకంతో తమ అనారోగ్యాలను దూరం చేసుకున్నట్లు ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎల్లం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

వివేకానందనగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు నాయినేని చంద్రకాంత్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకుడు నరేశ్ ఆదివారం ఎమ్మెల్యే గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తున్నదన్నారు.

మహ్మద్ హుస్సేన్ కుటుంబసభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్

ఎమ్మెల్యే గాంధీని కలిసిన ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌ను నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్లను సన్మానించారు. ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించే తాను పార్టీ మారినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు లక్ష్మణ్, మల్లేశ్, సత్యం, రాజు, శ్రీనివాస్, సత్యం, కోటేశ్వర్‌రావు, శ్రీనివాస్, జయకృష్ణ, గాయత్రి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'గురుపూజోత్సవ' ప్రదర్శనలు

కొండాపూర్, జూలై 21 : గురు పౌర్ణిమను పురస్కరించుకుని ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో పద్మవిభూషణ్ డాక్టర్ వెంపటి చిన్న సత్యం కుమార్తె చావళి బాలాత్రిపుర సుందరి శిష్య బృందం పలు ప్రదర్శనలు నిర్వహించారు. తన శిష్య బృందంతో కలిసి పరిపాహి, జతిస్వరం, ఆనందతాండవం, దశావతారం, సూర్యస్తుతి, బృందావన నిలయ్ తిల్లాన అంశాలను సౌమ్య, సంయుక్త, వైష్ణవి, సహన, వెంకట్, శశికళ, శ్రీయ, మృత్యుంజయ శర్మ, ప్రియహాసిని, అనురిత, ఇషితా, చైత్రహాస్ నృత్య ప్రదర్శనలిచ్చారు. అనంతరం శాశ్వత బెనర్జీ శిష్య బృందం కథక్ నృత్యరీతిలో రాధాకృష్ణ, గురువందనా, సూఫీ సంగీతం అంశాలను ప్రదర్శించారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ చూపాలి

జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తున్న దూలపల్లి కౌన్సిలర్ లక్ష్మీదేవేందర్‌యాదవ్

కుత్బుల్లాపూర్,జూలై 21 : తెలంగాణ రూరల్ గేమ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 17,18 తేదీల్లో వరంగల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో దూలపల్లి, సూరారం స్వామివివేకానంద స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు సత్తాను చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 27, 28న జరిగే ఢిల్లీ, హర్యానాల్లో జరిగే జాతీయ స్థాయి క్రీడలకు మధు, అక్రిధ్వీ, మనీశ్, శివ, వెంకట్, బన్నీ, యశ్వంత్, భార్గవ్, కృష తదితరులు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులను ఆదివారం దూలపల్లి కౌన్సిలర్ చింతల లక్ష్మీదేవేందర్‌యాదవ్ అభినందించి, వారికి ఆర్థిక సాయం అందించారు. క్రీడల్లో మరింత రాణించాలని, అందుకు కావాల్సిన సహకారాన్ని అందిస్తామని ఆత్మస్థైర్యాన్ని నింపారు.

మొక్కల పెంపకం అందరి బాధ్యత

శ్రీరాంనగర్ ఈస్ట్‌లో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ తదితరులు

దుండిగల్, జూలై 21: మొక్కలు నాటి, వాటిని సంరక్షించడం అందరి బాధ్యత అని సూరారం డివిజన్(129) కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ అన్నారు. డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ ఈస్ట్‌లో ఆదివారం జరిగిన వనమహోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ సుధాకర్, రామారావు, అప్పారావు, రాంచందర్, సతీశ్, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 21: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో మున్సిపాలిటీ సాధారణ నిధులు రూ.19.50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర శివారులో పచ్చదనం పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేశ్ యాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలి



కేపీహెచ్‌బీ కాలనీలో విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్స్, నోట్‌బుక్స్‌ను పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ బాబురావు, దుర్గాదేవి, తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 21 : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు అన్నారు. ఆదివారం కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులో ట్వింకిల్ స్టార్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్, నోట్‌బుక్స్, పెన్సిల్‌తో కూడిన కిట్లు పంపిణీ చేశారు. మాజీ కార్పొరేటర్ బాబురావు, ఫౌండేషన్ చైర్మన్ దుర్గాదేవి, ఎండీ గోపియాదవ్, నిజాంక్లబ్ మాజీ వైస్ ప్రెసిడెంట్ కరుణ, సినీనటి అనుపమ, మెడికవర్ సీఈవో దుర్గేశ్, వీఎ ఫైనాన్సియల్ సర్వీసెస్ సంస్థ సీఈవో కిరణ్‌కుమార్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదివినప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని అన్నారు. విద్యార్థులకు చేయూతనందిస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీనా, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తల్లుల్లో మానసిక ఆరోగ్యం పెంచేందుకు 'మామ్స్ అన్‌ప్లగ్డ్'

శేరిలింగంపల్లి, జూలై 21 : తల్లుల్లో మానసిక ఆరోగ్యం పెంపొందించడానికి 'మామ్స్ అన్‌ప్లగ్డ్' కార్యక్రమాన్ని ప్రాజెక్ట్ రష్మీ ఎన్జీవో మర్తం రెసొనేటింగ్ రెసిలెన్స్, టోటల్ సొల్యూషన్స్ రిహాబిలిటేషన్ సొసైటీ, టాక్ అండ్ లెర్న్ థెరపీ సెంటర్‌లు నయా దిశాతో కలిసి ఆదివారం గచ్చిబౌలిలో నిర్వహించింది. కార్యక్రమాన్ని పద్మశ్రీ డాక్టర్ మంజుల అనగాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనేందుకు తల్లులను శక్తివంతం చేయడం కోసం 'మామ్స్ అన్‌ప్లగ్డ్' ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆర్జే షెజ్జి, ఎన్జీవో మర్తం వ్యవస్థాపకులు డాక్టర్ నబత్ లఖానీ, చైల్డ్ సైకియాట్రిస్ట్ డాక్టర్ నిత్య, సైకియాట్రిస్టులు, పీడియాట్రిషియన్‌లు, గైనకాలజిస్టులు, సైకాలజిస్టులు, థెరపిస్టులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కుత్బుల్లాపూర్, జూలై 21 : రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందిన ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ ప్రాంతానికి చెందిన టి.ధానారావు(45) బైక్‌పై ఈ నెల 20న బోరబండకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా జీడిమెట్ల గాంధీవిగ్రహం వద్ద వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో ధానారావుకు తీవ్రగాయాలు కాగా ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిన్నట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

'ఆటో కార్మికులను పట్టించుకోని ప్రభుత్వం'

ఘట్‌కేసర్,జూలై 21: ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని జిల్లా ఆటో యూనియన్ ఇన్‌చార్జి కె.కృష్ణమూర్తి అన్నారు.ఆదివారం ఘట్‌కేసర్ బస్టాండ్ వద్ద ఆటో కార్మికులు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీఎం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ రూ. 12500 భృతిని అమలు చేయాలన్నారు.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

• పాల్గొన్న మంత్రి సీతక్క

భాగ్యలక్ష్మికాలనీలోని సాయిబాబా ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్/కుత్బుల్లాపూర్, జూలై 21 : గురుపౌర్ణమి వేడుకలను ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సాయిబాబా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సుభాష్‌నగర్ డివిజన్ భాగ్యలక్ష్మి కాలనీలోని సద్గురు సాయిబాబా ఆలయంలో జరిగిన పూజల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శ్రీనివాసనగర్‌లోని షిర్డీ సాయిబాబా ఆలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మధురానగర్ ఆర్చ్ వద్ద ఆలయంలో ఎన్ఆర్ఐ కాలనీ సీనియర్ సిటిజన్ కల్చరల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ప్రగతినగర్, నిజాంపేట్ జర్నలిస్ట్‌కాలనీ, మధురానగర్, రాజీవ్ గృహకల్పలోని సాయిబాబా ఆలయాల్లో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయప్రసాద్, కార్పొరేటర్లు ప్రత్యేక పూజలు చేశారు.

మియాపూర్ : భాగ్యనగర్ సాయిబాబా ఆలయంలో మంత్రి సీతక్కకు సాయిబాబా చిత్రపటం అందజేస్తున్న నిర్వాహకులు

కేపీహెచ్‌బీ కాలనీ 2వ రోడ్డు సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ బాబురావు, ఎల్. రాజా

గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క

మియాపూర్ : హైదర్‌నగర్ డివిజన్ భాగ్యనగర్ కాలనీలోని సాయిబాబా ఆలయంలో ఆదివారం నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకల్లో మంత్రి సీతక్క, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, కార్పొరేటర్ పూజిత గౌడ్ పాల్గొన్నారు. మంత్రి సీతక్క ప్రత్యేక పూజలు చేశారు. గురువులు సదా పూజ్యనీయులని, వారి పట్ల గౌరవంగా నడుచుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నేత వెంకటేశ్వర్‌రావు, సంజీవరెడ్డి, యాదగిరి, వీరేందర్, సాయిబాబా, హరిప్రసాద్, ప్రసాద్, కృష్ణవేణి, శ్రీదేవి,శిరీష పాల్గొన్నారు.

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అదేవిధంగా దత్తాత్రేయ కాలనీలోని సాయి బాబా ఆలయంలో వంట సామగ్రి పరికరాల కొనుగోలుకు కాంగ్రెస్ నాయకుడు జిల్లా గణేశ్ రూ. 10 వేల విరాళం ఇచ్చారు.

కూకట్‌పల్లి నియోజకవర్గంలో..

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి నియోజకవర్గంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. కేపీహెచ్‌బీ కాలనీలో, ఫతేనగర్, బాలాజీనగర్, కూకట్‌పల్లి, బాలానగర్ డివిజన్ల పరిధిలోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కేపీహెచ్‌బీ కాలనీ 2వ రోడ్డు సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ బండి రమేశ్, బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని సాయిబాబా ఆలయాల్లో కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబురావు దంపతులు, ఫతేనగర్‌లో కార్పొరేటర్ సతీశ్‌గౌడ్, కూకట్‌పల్లిలో కార్పొరేటర్ సత్యనారాయణ, కేపీహెచ్‌బీ కాలనీలో కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు ప్రత్యేక పూజలు చేశారు.

మధురానగర్ ఆర్చ్‌వద్ద సాయిబాబా ఆలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, తదితరులు

శేరిలింగంపలి : ఖాజాగూడలోని సాయి ఐశ్వర్యకాలనీ సాయిబాబా ఆలయంలో పూజల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కే. సాయిబాబా



నిజాంపేట్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయప్రసాద్

కూకట్‌పల్లి సాయిబాబా నగర్‌లో..

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో.. పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్, తదితరులు

బోనాలకు రండి..

కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన ఆలయ కమిటీ సభ్యులు

దుండిగల్,జూలై 21 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి రాజీవ్ గృహకల్ప సముదాయంలోని శ్రీఉమా మహేశ్వర స్వామి, నల్లపోచమ్మ దేవస్థానం ఆలయ ధర్మకర్త, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్ఆర్)ను ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈనెల 28న నిర్వహించే బోనాల పండుగకు రావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలోఆలయ ప్రెసిడెంట్ పితాని శ్రీనివాస్, పంగా శ్రీనివాస్‌రావు, సరళ, లక్ష్మణ్, వెంకటేశ్వరరావు, వీవీ రమణ, సుమతి, సరిత, ఉషారాణి, సురేంద్ర, వీరేందర్, నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు కేఎస్ఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 21 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో ఆదివారం కూరగాయల ధరలు (కేజీ–రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 49, వంకాయ 23, బెండకాయ 23, పచ్చిమిర్చి 50, బజ్జి మిర్చి 45, కాకరకాయ 32, బీరకాయ 18, క్యాబేజి 25, ఫ్రెంచ్ బీన్స్ 55, క్యారెట్ 33, కాలీఫ్లవర్ 23, దొండ 28, చిక్కుడు 65, గోరుచిక్కుడు 23, బీట్‌రూట్ 25, క్యాప్సికం 50, ఆలుగడ్డ 38, కీర 21, దోసకాయ 13, సొరకాయ 9, పొట్లకాయ (1) 15, కందగడ్డ 50, ఉల్లిపొరక 35 , ఉల్లిగడ్డ 34, చింతకాయ, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1)8 నుంచి 10, చామగడ్డ 35, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 40, గుమ్మడికాయ 40,నిమ్మకాయలు (12) 50నుంచి 60,మునగకాయ(1) 10 నుంచి 12, పచ్చి బఠాని, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 200, వెల్లుల్లి 280, చింతపండు 140, కరివేపాకు 80 రూపాయలుగా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.